W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

15-4-2025



07

## మరణంలోనూ వీడని బంధం!

భార్య చనిపోయిన గంట వ్యవధిలోనే భర్త మృతి

రామచంద్రాపురంలో ఆలుముకున్న విషాదచాయలు



09

## ఆదర్శప్రాయుడు అంబేద్కర్

**దేశానికే దారి చూపిన మహా మనిషి**

రాజ్యాంగ నిర్మాతకు ఎమ్మెల్యే పాయం నివాళి

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



08

## ముప్పు తేలకుండా... అభివృద్ధి ఎలా..?

**రామాలయం అభివృద్ధిపై నీలి నీడలు**

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి 150 అడుగులు అనుమతి ఉండటంతో డైలమా

పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ద్వారా ముంపు ముప్పు ఎంతవుంటుందో తెలియకుండానే, రామాలయం అభివృద్ధి గురించి తెలంగాణా ప్రభుత్వం అడుగులు వేయడం పై పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. పోలవరం నిర్మాణ దశలో ఉండగానే 2022 లో భద్రాద్రిలో వరద నష్టం తీవ్రంగా ఉంది.



05

# కారణజన్ముడు అంబేద్కర్

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**

నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్

ఈర్లపూడిలో పూలమాలతో నివాళులర్పించిన మంత్రి



అంబేద్కర్ సామాజిక సంస్కర్త

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అంబేద్కర్ సామాజిక సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోనీయుడని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాలపై సామాజిక, కుల వివక్షను అంతం చేయడానికి నిరంతరం కృషి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు.

అన్ని సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని, నవ భారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వ మాన వాళి సమానత్వానికి కృషి చేసిన కారణ జన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ అని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కె టింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## అన్నదాన కార్యక్రమం నిర్వహించిన గ్రామస్తులు





**రఘునాథపాలెం - మహా:** రఘునాథపాలెం మండలంలోని చిమ్మపూడి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహంగా జరిగాయి. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు, అన్నదాన కార్యక్రమం నిర్వహించి సామాజిక సమానత్వ సందేశాన్ని అందరికీ అందించారు. గ్రామంలో ఉత్సవ వాతావరణం నెలకొంది. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించి, ఆయన చిత్రపటానికి దీపారాధన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి, అంబేద్కర్ జీవితం, ఆయన సామాజిక సంస్కరణల గురించి వివరించారు. "డాక్టర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగ రూపంలో అమూల్యమైన కానుకను అందించారు. సమాజంలో వివక్ష, అసమానతలను రూపుమాపేందుకు ఆయన చేసిన కృషి అనన్యసామాన్యం. ఆయన ఆశయాలను, సమతా సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత," అని పేర్కొన్నారు. 75 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను కొంతమంది సొంతం చేసుకుని, ఆయన సమగ్ర దృష్టిని పరిమితం చేసిందని విమర్శించారు. "అంబేద్కర్ అందరి కోసం పనిచేశారు. ఆయన సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారు. ఆయన ఆలోచనలను విస్మరించడం దురదృష్టకరం," అని ఆయన అన్నారు.

వేడుకల్లో భాగంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు పాల్గొని, అంబేద్కర్ సమతా సిద్ధాంతాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం సామాజిక సామరస్యానికి, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. చిమ్మపూడి గ్రామ ప్రజలు ఈ వేడుకలను అత్యంత ఉత్సాహంతో స్వాగతించారు. "అంబేద్కర్ జయంతి మాకు స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయాలను గుర్తు చేసుకోవడం ద్వారా మేము సమాజంలో సానుకూల మార్పులకు కృషి చేయగలం," అని స్థానిక నివాసి ఒకరు తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తి ఈ వేడుకలు అంబేద్కర్ జీవితం, ఆయన సమాజ సంస్కరణలు, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన చేసిన కృషిని స్మరించుకునే అవకాశంగా నిలిచాయి. చిమ్మపూడిలో జరిగిన ఈ కార్యక్రమం, గ్రామీణ సమాజంలో అంబేద్కర్ ఆశయాలు ఇంకా బలంగా ఉన్నాయని, ఆయన స్ఫూర్తి యువతను, సమాజాన్ని ఉత్తేజపరుస్తోందని నిరూపించింది. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులునున్నా రవి కుమార్, అల్లిక అంజయ్య, విజయ్ రాజ్,గుత్తా వెంకటేశ్వరావు, గుత్తా వంశి, మురళీ కృష్ణ, మోహన రెడ్డి, కాంపాటి వెంకన్న, నారపాటి కోటయ్య,తొడుపునూరి రవీందర్, సుదర్శన్ మిశ్రా,గుండ్ల ముత్తయ్య రుద్రగానీ మాధవ్ నల్లగట్టు ప్రవీణ్ కుమార్ రేఖా సత్యనారాయణ, అంకతీ పాపారావు జ్యోతుల యుగంధర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంతో నా జన్మధన్యం

**ఖమ్మం - మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రజల భూములకు పూర్తి భద్రత, భరోసా కల్పించే భూభారతి చట్టాన్ని ప్రజలకు అందించడంతో తన జన్మధన్యమైందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వ దొరల హయాంలో నాలుగు గోడల మధ్య నలుగురు కలిసి రూపొందించిన 2020 రెవెన్యూ చట్టం– ధరణితో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని, రెవెన్యూ వ్యవస్థ కూడా తెల్లవారు ఝామున దొరగారి మదిలో మెదిలిన ఆలోచనలకు అనుగుణంగా పరిగెత్తలేకపోయారు. అందరి గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ఈ చట్టాన్ని స్వార్ధప్రయోజనాలకోసం ఉపయోగించుకోవడానికి గ్రామపరిపాలనాధికారుల వ్యవస్థను కూడా నాడు రద్దు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇతర సహచర మంత్రులు ఎంతో కృషి చేసి రూపొందించిన ఈ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెడితే బి ఆర్ ఎస్ సభ్యులు ఏ విధంగా అపహాస్యం చేశారో, అడ్డుకోవడానికి ప్రయత్నించారో గమనించాలి. అయినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నేటితో నిలబెట్టుకున్నాం.

## వరంగల్ సభకు కదలండి: వద్దిరాజు



**ఎర్రుపాలెం, మార్చి, 14, మహా:** వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ కు పార్టీ కార్యకర్తలు కొత్త ఉత్సాహంతో బయలుదేరాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. సోమవారం బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై, ఏప్రిల్ 27 సభ విజయవంతానికి గురించి దశా నిర్ధేశం చేశారు. ఇచ్చారు. పండుగ వాతావరణంలో జరుగుతున్న ఈ సభ తెలంగాణ చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించబోతోందని ఆయన చెప్పారు. అధికార కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని, బీఆర్ఎస్ ను దూరం చేసుకుని తప్పు చేశామని ప్రజలంతా పశ్చాత్తాప పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అడగని పథకాలు సైతం ఆచరణలో అమలు చేసి చూపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. వరంగల్ సభకు వాహనాల ఏర్పాటు, సదుపాయాల కల్పన పై జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ సమీక్షించారు. ఆ రోజు గ్రామ గ్రామాన పార్టీ జెండాలు ఆవిష్కరించుకుని, వరంగల్ బయలుదేరాలని సూచించారు. తొలుత అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. అనంతరం వరంగల్ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను నేతలు ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు శీలం కవిత, గ్రామ సర్పంచ్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం





**ఖమ్మం - మహా:** దశాబ్దాలుగా వృక్ష సంపదను పెంపొందించేందుకు కోట్లాది మొక్కలు నాటి యావత్ సమాజానికి మార్గదర్శకమైన వనజీవి రామయ్య జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.సోమవారం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని వనజీవి రామయ్య ఇంటికి వచ్చిన నామ, పువ్వాడ తొలుత రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రామయ్య సతీమణి జానకమ్మను కలిసి మనోధైర్యం చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక్కటి కాదు రెండు కాదు ఐదు దశాబ్దాల పాటు అలుపెరగని పోరాటం చేసి కోట్లాది మొక్కలు నాటిన మహోన్నతమైన వ్యక్తి వనజీవి రామయ్య అన్నారు. తన ఆశ, శ్వాస వృక్ష సంపదగానే పెట్టుకుని తుది శ్వాస వరకు హరితవనాల పెంపు కోసం కృషి చేశాడని కొనియాడారు. రామయ్య లాంటి వ్యక్తి మన జిల్లా వాసి కావడం మనకెంతో గర్వకారణం అన్నారు. రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలంటే ఆయన ఆశయ సాధనకు అనుగుణంగా మనమందరం విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజ్, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్, రూరల్ మండలం మాజీ జడ్పీటిసి ఎండపల్లి వరప్రసాద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## దేగల సైదయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలి

**నెలకొండపల్లి, ఏప్రిల్ 14 మహా :** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ దేగల సైదయ్య ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి. రామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కోరట్లగూడెం గ్రామంలో దేగల సైదయ్య 29వ వర్ధంతి వేడుకలను పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోన్ కమిటీ కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దేగల సైదయ్య పార్టీ పట్ల అత్యంత విశ్వాసం అంకిత భావంతో ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశల కృషి చేశారని కొనియాడారు.

## తల్లాడ సొసైటీలో రైతులకు గోనె సంచులు అందించడం లేదని రైతులు ఆగ్రహం



**తల్లాడ, ఏప్రిల్, 14( మహా):** తల్లాడ సహకార సొసైటీ పరిధిలోని సన్నా, చిన్న కారు రైతులకు గోనె సంచులు ఇవ్వడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన తమకు పంట చేతికి వచ్చే సమయంలో వడ్లను అమ్మకానికి తీసుకెళ్తే గోన సంచులు ఇవ్వకుండా కార్యాలయాలు చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని ఒక ప్రభుత్వ కార్యాలయాల్లో, భవనాల్లో నిల్వ ఉంచి రైతులకు గోనె సంచులు ఇవ్వాల్సి ఉండగా అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఓ బడా రైతుకు సంబంధించిన ఇంట్లో ధాన్యాన్ని ఉంచి కొంతమందికి మాత్రమే గోన సంచులను అందిస్తున్నారని ఆరోపిస్తున్నారు. సన్న, చిన్న కారు రైతులకు మాత్రం సంచులు ఇవ్వడం లేదని పేర్కొంటున్నారు. అకాల వర్షాలు వస్తున్నందున రైతులు గోనే సంచులు లేక పంటను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా కొంతమంది సొసైటీ అధికారులు మిల్లర్లతో కుమ్మక్కై కమిషన్ల కోసం కటింగులు పేరుతో కింటాకు ఐదు నుంచి పది కిలోలు అడుగుతూ గ్రామాల్లో కాటాలు వేయకుండా కాలం గడుపుతున్నారన్నారు. అకాల వర్షం పడే అవకాశం ఉన్నందునా జిల్లా అధికారులు దృష్టి సారించాలన్నారు. లేని పక్షంలో రైతులందరూ రోడ్డు ఎక్కే పరిస్థితి ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కల్పించుకొని ప్రతి ఒక్క రైతులకు గోనెసంచులను సకాలంలో అందించాలని రైతులు కోరారు.

## కూసుమంచి హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కూసుమంచి, ఏప్రిల్ 14, మహా:** కూసుమంచి గ్రామం జిల్లా పరిషత్ఉన్నత స్కూల్ లో 2006-07వ సంవత్సరం పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. గురువులను సన్మానించి ఆ రోజుల్లో చదువుకున్న విద్య జ్ఞాపకాలను తీపి కబుర్లను విద్యార్థుల భవిష్యత్తును ఆటపాటలు గుర్తుచేసుకొని సంతోషంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోజు చదువుకున్న చదువులను సార్థికతం చేస్తూ ఆ తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఈనాడు ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని మేము అందరం ఆనాటి గురువులతో కలిసి ఈ రకంగా కలుస్తామని కలలో కూడా ఊహించలేదని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ నేడు ఇలా కలవడం చాలా ఆనందంగా ఉందని ఆనాటి శిష్యులు బృందం పూర్వ విద్యార్థులు అందరూ అన్నారు. ఈ కార్యక్రమాన్ని 18 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు అందరు అనుకోని విజయవంతంగా నిర్వహించుకున్నారు. ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్యన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనాటి తీపికవు గుర్తులను నెమర వేసుకుంటూ పోయిన కాలం తిరిగి రాదు అనే నానుడి నుండి ఈరోజు జరిగిన ఈ కార్యక్రమం చిరకాలం గుర్తుంటుందని గురువుల ఆశీర్వాదంతో మళ్లీ మళ్లీ కలుసుకునేలాగా ఆత్మీయలం అందరం సంతోషంగా గడపాలని గురువును తమ పూర్వ విద్యార్థులను మీరు మీ పిల్లలు మంచి భవిష్యత్తులకు రావాలని మీరు ఎలాగో అభివృద్ధి చెందారో మీ పిల్లలు కూడా అలాగే అభివృద్ధి చెందాలని దీవించడం జరిగింది.

# రాజ్యాంగ సభను రాజకీయ సభ చేసేవారికి ఉపాధ్యాయ హోదా అనర్హం

### పాఠశాల వేదికలో ప్రధాని పై విమర్శలు.. విద్యావ్యవస్థ కు అవమానమే

### డీఈఓ సమక్షంలో ప్రభుత్వ ధిక్కార వ్యాఖ్యలు

### నిర్వాహకులపై బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి ఆగ్రహం

**ఖమ్మం - మహా:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం ఎస్ ఎస్ సి స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలో నిర్వహించిన సభలో యుటిఎఫ్ ఉపాధ్యాయుడు నాగమల్లేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు, ఉపాధ్యాయ వృత్తి విలువలనే అపహాస్యం చేసిన చర్యగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై, ప్రధానమంత్రి పై విమర్శల వర్షం కురిపించడమే కాదు, సాక్షాత్తు పార్లమెంట్ ఆమోదించిన చట్టాలపై బహిరంగంగా తప్పుడు ప్రచారాన్ని సభలో ఉద్ఘాటించడం రాజ్యాంగ విరుద్ధమని, అధికారిక వేదికను రాజకీయ జాతరగా మలచడం అనర్హ చర్యగా ఆయన విమర్శించారు.



### అంబేద్కర్ గారిని మరిచి, కక్ష సాధింపు ప్రసంగమా? బీజేపీ నాయకుడి ప్రశ్న

"బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టుకుని నిర్వహించిన సభలో, ఆయన గురించి ఒక్క పదం కూడా మాట్లాడకుండా, కేంద్రంపై ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం దారుణం. అంబేద్కర్ గారి ఆశయాల్ని అవమానించే విధంగా, ఆయన పేరును రాజకీయ అసహనం కోసం వాడుకోవడం అనైతికం" అని కోటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఆయన మాట్లాడుతూ %-% "ఉపాధ్యాయ వృత్తి అనేది పౌరులకు మార్గదర్శనం చేసే పవిత్రమైన వృత్తి. అలాంటి స్థానం కలిగి ఉండి, ప్రభుత్వ విధానాలపై అసత్య ప్రచారం చేయడం, విద్యార్థుల ముందే దేశానికి అవమానకరంగా మాట్లాడడం హేయకార్యం. ఇది గీత దాటి మాట్లాడిన చర్య."అన్నారు.

### డీఈఓ సమక్షంలో జరిగింది ఇదంతా .. మీ చలనం ఎక్కడ?


ఈ కార్యక్రమం జిల్లా విద్యాశాఖ అధికారి సమక్షంలో జరిగిందనేది మరింత తీవ్ర ఆందోళనకర విషయం. సభలో నేరుగా ప్రధానమంత్రి పై, కేంద్ర ప్రభుత్వం పై విమర్శలు జరుగుతున్న వేళ, సమన్వయాధికారి పాత్రలో ఉన్న డీఈఓ సైలెంట్ గానే ఉన్నారన్న ఆరోపణలు వస్తుండడం దురదృష్టకరం. కోటేశ్వరరావు ఈ పరిస్థితిని ప్రశ్నిస్తూ, "ఒక ఉపాధ్యాయుడు నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వాన్ని తిడితే, సమక్షంలో ఉన్న అధికారి ఎందుకు స్పందించలేదు? ఇది బాధ్యతారాహిత్యం కాదు మరేంటి?" అని ధ్వజమెత్తారు.

### ప్రభుత్వ ఉద్యోగికి నియమావళి లేదు?

నెల్లూరు కోటేశ్వరరావు తీవ్రంగా ప్రశ్నించారు. "పబ్లిక్ వేదికపై ఉపాధ్యాయుడొకరు ప్రభుత్వ విధానాలపై తప్పుడు ప్రచారం చేస్తే, దాన్ని అభిప్రాయ స్వేచ్ఛగా ముద్రించాలా? ఓ ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నవాడు పార్లమెంట్ ఆమోదించిన చట్టాలను ఇలా అసత్యంగా ప్రస్తావించడం ఎంతవరకు సముచితం?" కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు %-% 370 ఆర్టికల్ రద్దు, కామన్ సివిల్ కోడ్ లాంటి అంశాలు, సర్వోన్నత రాజ్యాంగబద్ధమైన చర్చల ద్వారా, పార్లమెంట్ వేదికపై చట్టబద్ధంగా అమలులోకి వచ్చాయి. వాటిపై ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నవారు బహిరంగంగా వ్యతిరేకత వ్యక్తపరచడం నియమావళిని తుంచేసినట్లు కాదా?

### విద్యార్థి వేదికలు విద్యకు విద్వేషాలకు కాదు

"విద్యా వేదికలపై దేశ ప్రతిష్ఠను దిగజార్చే వ్యాఖ్యలు అసహన రాజకీయం సంకేతం. భవిష్యత్తు తరం ఆ వేదికలను గౌరవంగా చూసి తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలి. కానీ ఇప్పుడు చూస్తే, నైతికతను పక్కనపెట్టి, రాజకీయ పంథా కోసం ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో జెండా ధ్వని చేస్తున్న పరిస్థితి అధోమానంగా ఉంది. యుటిఎఫ్ నాయకుడు చేసిన వ్యాఖ్యలపై, డీఈవో చర్యలు తీసుకోకపోతే, బీజేపీ కార్యాచరణ చేపట్టక తప్పదు" అంటూ నెల్లూరి కోటేశ్వరరావు హెచ్చరించారు.




# అధికారిక వేదికపై రాజకీయ వ్యాఖ్యలు

**ఖమ్మంలో అంబేద్కర్ సభపై అసంతృప్తి జ్వాలలు**

**రాజకీయ విమర్శలతో విద్యాశాఖ వ్యవస్థలో ప్రకంపనలు**

**ఉపాధ్యాయుడి వ్యాఖ్యలతో అధికారులపై ఒత్తిడి**

**స్వేచ్ఛా హక్కా? విధుల ఉల్లంఘన? ఖమ్మంలో కొత్త చర్చ**

ఖమ్మం - మహా: అంబేద్కర్ జయంతి వేడుకలు ఖమ్మం జిల్లాలో రాజకీయ దుమారానికి వేదికయ్యాయి. విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అధికారిక సభలో యుటిఎఫ్ ఉపాధ్యాయుడు నాగమల్లేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు జిల్లా విద్యా వ్యవస్థలో తీవ్ర ప్రకంపనలకు దారి తీశాయి. తన రాజకీయ అభిప్రాయాలను బహిరంగంగా ప్రకటిస్తూ, ప్రధాని, కేంద్ర ప్రభుత్వంపై బహిరంగ విమర్శలు చేసిన ఈ ఉపాధ్యాయుడు చేసిన ప్రసంగం ఇప్పుడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ సభకు జిల్లా విద్యాధికారి అధ్యక్షత వహించగా, ఆయన సమక్షంలోనే ఈ విమర్శలు జరగడం వేళ్లెత్తి చూపించబడుతోంది. "ఇది అంబేద్కర్ జయంతి సభా? లేక కేంద్ర ప్రభుత్వంపై బురద చల్లి ముక్కుపిండి వేసే వేదికా?" అనే ప్రశ్నలు పలువురు ఉపాధ్యాయుల నోటి వెంట వస్తున్నాయి. సభ ఉద్దేశాన్ని మరచి వ్యక్తిగత అభిప్రాయాలను ప్రదర్శించడం ఎంతవరకు సబబు? అన్న చర్చ బలపడుతోంది. ఈ వ్యాఖ్యలపై ఖమ్మం టీ పి యుఎస్ శాఖ తీవ్రంగా స్పందించింది. "ఉపాధ్యాయుడు అనగా వంతెన ప్రజలెదురుగా సమాజ మార్పు కోసం ఆదర్శంగా నిలవాల్సిన వాడు. అలాంటి వాడు ఇలా అధికారిక వేదికపై ప్రభుత్వాన్ని విమర్శించడం అసహనానికి, విభజనకు దారితీస్తుంది" అని మండిపడ్డారు. ఉపాధ్యాయులు కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేయాలంటే అది వ్యక్తిగతంగా, రహస్యంగా చేయాల్సిన పని. కాని ప్రభుత్వం, పార్లమెంట్ ఆమోదించిన చట్టాలను బహిరంగ వేదికపై వ్యతిరేకించడం, ముఖ్యంగా పదవిలో ఉండి చేయడం, జాతీయ స్థాయిలో ఉద్యోగ నియమావళిని మర్చిపోయినట్లు మారింది. ఇది కేవలం "స్వేచ్ఛా హక్కు" పేరుతో సమర్థించదగిన విషయం కాదని న్యాయ వాదులు కూడా అభిప్రాయపడుతున్నారు. ఈ సంఘటనపై బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఘాటు విమర్శలు గుప్పించారు. "ఉపాధ్యాయ వృత్తిని రాజకీయ పోరాట వేదికగా మార్చడమంటే ఏమిటి? కేంద్రం తీసుకొచ్చిన చట్టాలను ఇలా తక్కువ చేయడం ఉపాధ్యాయునికి శోభించదు. వేదిక ఎవరిది? ఉద్దేశం ఏమిటి? అన్నది మరచిపోతే... అది స్వేచ్ఛ కాదు, నియమాల అవమానం" అంటూ ఆయన మండిపడ్డారు. డీఈఓ స్థాయిలో ఇది జరిగిందంటే, చర్యలు తీసుకోవడం అవసరమని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, యుటిఎఫ్ లోని కొందరు సభ్యులు మాత్రం నాగమల్లేశ్వరరావు వ్యాఖ్యల్ని సమర్థిస్తూ, "ఒక ఉపాధ్యాయునికి కూడా పౌర హక్కులున్నాయి. దేశవ్యాప్తంగా చర్చకు లోనవుతున్న విధానాలపై అభిప్రాయం చెప్పడమే తప్పా?" అని వాదిస్తున్నారు. కాని ఇది అధికారిక వేదికపై జరిగిందనే విషయాన్ని విస్మరించడం విశేషం.

### సంఘర్షణల వేదికగా విద్యా వేదికలు - ఎవరిదీ బాధ్యత?

ఈ సంఘటనలన్నీ కలిపి చూస్తే ఖమ్మం జిల్లా విద్యా వ్యవస్థ రాజకీయ ధోరణులకు క్షేత్రంగా మారు తున్నదన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉపాధ్యాయ సంఘాల వైవిధ్యం, విభజన, సమన్వ య లోపం ఇలా వ్యవస్థ అంతా ఊగిసలాడుతోందన్న అంచనా అధికార వర్గాల్లో స్పష్టంగా వినిపిస్తోంది.

### చర్యలు తప్పవన్న సంకేతాలు శాఖ దృష్టిలో ఘటన

ఈ వ్యవహారాన్ని పాఠశాల విద్యా శాఖ అధికారులు సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ప్రసంగ వీడియోలు, నివేదికలు పరిశీలించాక, బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని సమాచారం. డీఈఓ స్థాయిలో జరిగిన నిర్లక్ష్యానికి సంబంధించి కూడా స్పష్టత రానుంది.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాజపా నేతల



ఖమ్మం టౌన్ - మహా: బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు ఖమ్మం పార్లమెంట్ పరిధి ఖమ్మం నగరంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు , కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి , జిల్లా మాజీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ లత కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు సన్నే ఉదయ్ ప్రతాప్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, మంద సరస్వతి, విజయ రెడ్డి, రుద్ర ప్రదీప్, పిల్లలమర్రి వెంకట్, అచటి కోటేశ్వర రావు, కందుల శ్రీ కృష్ణ, శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



ఏన్కూర్ - మహా: ఏన్కూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేటీఆర్ యువసేన ఏన్కూర్ మండల కమిటీ వారి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు, అనంతరం స్వీట్స్ పంచిపెట్టి ఆ ఆదర్శ మూర్తిని స్మరించుకున్నారు. అంబేద్కర్ జీవితమే మన అందరికి ఆదర్శమని, ఆయన చూపించిన దారిలోనే మనమందరం నడవాలని అదే ఆయనకి మనం అందించే అసలైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు భుక్యా వినోద్ కుమార్, భుక్యా ధర్మా నాయక్, యూత్ నాయకులు షైక్ బాజీ, బానోత్ వినోద్, కాకటి దావీదు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



ఖమ్మం - మహా: విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు నిర్వహించారు. పూలమాలలు వేసి, ఆయన రాజ్యాంగ రచన, దేశాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. సూప రింటెం డెంట్ ఇంజనీర్ శ్రీనివాస చారి, డివిజనల్ ఇంజనీర్లు, అసోసియేషన్ నాయకులు నివాళులు అర్పించారు.

## ఈర్లపూడిలో అంబేద్కం విగ్రహ ఆవిష్కరణ



ఖమ్మం, ఏప్రిల్ 14,మహా: భారత రాజ్యాంగ రూపకర్త, సామాజిక న్యాయ పోరాట యోధుడు, ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు, ఈ శతాబ్దపు మహామేధావి, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకలు ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలం ఈర్లపూడిలో అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా డా. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

# కారణజన్ముడు అంబేద్కర్

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

## నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్

### ఈర్లపూడిలో అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించి, నివాళులర్పించిన మంత్రి





**ఖమ్మం, ఏప్రిల్ -14, మహా:** అన్ని సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని, నవ భారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని మంత్రి, రఘునాధపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అంబేద్కర్ సామాజిక సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాలపై సామాజిక, కుల వివక్షను అంతం చేయడానికి నిరంతరం కృషి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, ఆ మహానుభావుడు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అన్ని వర్గాల సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటి చైర్మన్ హనుమంత రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ దేశానికి తొలి న్యాయ మంత్రి....

1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బిఆర్ అంబేద్కర్ దేశానికి తొలి న్యాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, తన పదవీకాలంలో సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మన దేశంలోని అణగారిన వర్గాల ప్రజలకు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం, వారి ఆర్థిక స్థితిని పెంచడం. భారతదేశం నుంచి కుల వ్యవస్థను నిర్మూలించడానికి "విద్య - ఉద్యమించు - సంఘటితం" అనే నినాదంతో ఆయన ఒక సామాజిక ఉద్యమాన్ని కూడా నడిపించారని తెలిపారు. అందరు మానవుల సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని ఆయన కోరుకున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు అవకాశాల కోసం అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను మంత్రి ప్రారంభించారు.

## తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ జయంతి



**ఖమ్మం - మహా:** ఎమ్మెల్సీ , బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు సూదన్ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి తెలంగాణ భవన్, జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, ఖమ్మంలో ఈ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య,కొండబాల కోటేశ్వరరావు హాజరయ్యారు. వారి సమక్షంలో ఈ వేడుకలు మరింత వైభవంగా నిర్వహించబడ్డాయి.

## అందరివాడు అంబేద్కర్..



**కూసుమంచి ఏప్రిల్ 14, మహా:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని, అనేక సంస్కరణలకు రూపకల్పన చేశారని, అలాంటి అంబేద్కర్ అందరివాడు, ఆదర్శనీయుడని కూసుమంచి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు కొనియాడారు.

## శానిటేషన్ సిబ్బందికి యూనిఫాంలు పంపిణీ



**ఖమ్మం - మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం శానిటేషన్ సిబ్బందికి యూనిఫాంలు పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మహిళా సిబ్బందికి చీరలు, పురుష సిబ్బందికి ప్యాంట్-షర్టులు అందజేశారు. అంతేకాకుండా, సిబ్బంది సౌకర్యార్థం కొబ్బరి నూనె బాటిల్స్, సబ్బులు వంటి నిత్యావసర వస్తువులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం శానిటేషన్ సిబ్బంది ఉత్సాహాన్ని, పని నాణ్యతను మరింత పెంచే దిశగా ఒక అడుగుగా పరిగణించబడుతోంది.

## మణుగూరులో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



**మణుగూరు, మహా:** మణుగూరు పట్టణంలో సోమవారం అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో దాతలు,అయ్యప్ప భక్తుల సహకారంతో హరిహరసుతుడు అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సుమారు రెండువేల మంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రతీ ఏటా ఏప్రిల్ 14 వతేదీన అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అయ్యప్పస్వామి భక్తులు తెలిపారు.కార్యక్రమంలో అయ్యప్ప దీక్షా గురుస్వాములు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**మణుగూరు ,మహా:** రానున్న వేసవిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా చూసేందుకు, నివారించేందుకు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 20 వరకు వారోత్సవాలు జరుపనున్నట్లు అగ్ని మాపక శాఖ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పినపాక లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అగ్ని మాపక వారోత్సవాల బ్రోచర్ల ను ఆవిష్కరించారు. అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వారోత్సవాలను ఉద్దేశించి ఎమ్మెల్యే పాయం మాట్లాడారు.అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, నివారణ చర్యలు, చేపట్టాల్సిన జాగ్రత్తలను సూచించారు. కార్యక్రమంలో ఏం వెంకటాద్రి (ఎల్.ఎఫ్.ఎం) జీ బాబ్జీ (ఫైర్ మెన్) సిబ్బంది పి ప్రవీణ్, పి నరేష్, వీ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
15-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# రాజ్యాంగం అంబేద్కర్ మనకిచ్చిన వరం

## బీజేపీ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి

### బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

**ఖమ్మం - మహా:** దివంగత బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలకు వరంలాంటిదని, బడుగు, సబ్బండ వర్గాల ప్రజలకు అన్ని విధాలుగా అభివృద్ధి ఫలాలు అందుతున్నాయంటే ఆ మహానీయుడే కారణమని బీజేపీ జాతీయ నాయకులు, మాజీ శాసనమండలి సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం జడ్పీ కూడలిలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. జిల్లా నలుమూలల నుండి బీజేపీ శ్రేణులు, అంబేద్కర్ అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠిక పత్రాన్ని చదువుతూ పార్టీ శ్రేణులతో రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని, అంబేద్కర్ ఆశయన సాధనకు కృషి చేస్తామని పొంగులేటి సుధాకర్‌రెడ్డి ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేది ఒక బీజేపీ ప్రభుత్వమేనన్నారు. దేశంలో బడుగు బలహీనవర్గాల ప్రజలకు మూడు పూటల తిండి, కనీస సదుపాయాలు అందుతున్నాయంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ప్రతి అంశాన్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయడమే కారణమన్నారు. అలాంటి మహనీయుడిని స్మరించుకుంటూ ఈనెల 25వ తేదీ వరకు బీజేపీ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను నిర్వహించడంతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంటేనే దేశం బాగుంటుందనే ఉద్దేశం బీజేపీది అని, అందులో భాగంగానే స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యపరిచి శుద్ధ భారత్‌ను నిర్మిస్తున్నట్లు వెల్లడిరచారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పొంగులేటి సుధాకర్‌రెడ్డి అనంతరం జడ్పీ సెంటర్‌లోని గోంగూర వెంకటేశ్వర్లు (జి.వి) ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధ రిసార్ట్స్ సెంటర్‌లో పార్టీ శ్రేణులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. బిజెపి ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, నాయకులు సన్నె ఉదయ్ ప్రతాప్, దేవకి వాసుదేవ రావు, నున్నా రవి, ఈవీ రమేష్, దొంగల సత్యనారాయణ, కోటమర్తి సుదర్శన్ పాల్గొన్నారు.



# అసత్య ఆరోపణలు చేయడం సరికాదు

## వైరా ఏసీపీ రహెమాన్

**ఖమ్మం - మహా:** పోలీసుల మనోభావాలను దెబ్బతీసేలా అసత్య ఆరోపణలు చేయడం సరి కాదని వైరా ఏసీపీ రహెమాన్ అన్నారు. జటపీట రవి అనే వ్యక్తి వద్ద ట్రాలీ డ్రైవర్ గా పని చేస్తున్న మల్లుపల్లి గ్రామానికి చెందిన వివాహితుడైన ఓరుసు నరసింహారావు 30 సం,, అనే వ్యక్తి ఓ మైనర్ బాలికను మాయ మాటలతో ఏప్రియల్ 8 న కిడ్నాప్ చేశారని బాలిక తల్లిదండ్రులు ఏప్రియల్ 10న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని వైరా ఏసీపీ రహెమన్ తెలిపారు. అప్పటికే సెలవు పై వెళ్లిన కొణిజర్ల ఎస్సై ఈరోజు తిరిగి విధులకు హజరైయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈరోజు బాలిక తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ కు వచ్చి బాలిక కిడ్నాప్ కేసులో రామనరసయ్య నగర్ కు చెందిన జటపీట రవి ప్రోద్బలంతోనే తన మోటార్ సైకిల్ ఇచ్చి కిడ్నాప్ కు సహకారింవారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కొణిజర్ల ఎస్సై జటపీట రవి కి ఫోన్ చేసి మైనర్ బాలిక కిడ్నాప్ కేసు విచారణలో భాగంగా పోలీస్ స్టేషన్ కు రావాలని సూచించారు. కిడ్నాప్ కేసుతో నాకు సంబంధం లేదని జటపీట రవి ఫోన్ కాల్ కాట్ చేశాడని తెలిపారు. ఓ మైనర్ బాలిక కిడ్నాప్ కేసు విచారణలో భాగంగా పోలీస్ స్టేషన్ రావాలని సూచించిన కొణిజర్ల ఎస్సై పై వేధిస్తున్నారంటూ.. అసత్య ఆరోపణలు చేస్తూ.... పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా వీడియో పోస్ట్ చేసి పోలీసుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేయడం సరికాదని అన్నారు. కిడ్నాప్ కేసును త్వరలోనే చేధించడం జరుగుతుందని, ఈ కేసులో ప్రత్యేక్షంగా, పరోక్షంగా సహకారించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# ధ్యాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, మహా :** పినపాక మండలం గడ్డిగూడెం గ్రామం లో ధ్యాన్యం కొనుగోలు కేంద్రాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుపక్ష పార్టీ అని రైతుల కొరకు దేశంలో, ఏ రాష్ట్రంలో లేని విధంగా రూ, 2 లక్షల రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. క్వింటా సన్న ధాన్యానికి రూ 500 ల బోనస్ ఇచ్చి రైతు కష్టానికి ప్రతిఫలం చూపించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోకూడదని రైతులంతా కూడా పండించినటువంటి పంట కొనుగోలు కేంద్రంలోని అమ్మి మంచి లాభాలను పొందాలని తెలియజేశారు. ఏ గ్రేట్ సన్నబియ్యానికి క్వింటాకు రూ, 2320 లు, కామన్ గ్రేడ్ దొడ్డు రకం క్వింటాకు రూ 2300 లు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏ డి తాతారావు , ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక

# రైతుల సొమ్ము పాలకుల పాలు

- నాసరిక నిర్మాణం అంటూ పలుపత్రికలలో ప్రచురణ
- మామ్ముళ్ళకే మద్దతు పలికిన అధికారులు
- గాలిదుమరానికి కుప్పకూలిన 90లక్షల నిర్మాణం
- గుత్తేదారుపై కఠిన చర్యలు తీసుకోవాలంటున్న రైతున్నలు



**తల్లాడ, ఏప్రిల్, 14( మహా):** రైతుల సొమ్ము పాలకుల పాలు అన్న చందంగా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మిస్తున్న రైస్ మిల్లు చిన్నపాటి గాలి దుమారానికే కుప్పకూలింది.రైతులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గల ప్రాథమిక సహకార సంఘం ద్వారా సుమారు రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నాబార్డు నిధులతో రైతుల సౌకర్యార్థం నిర్మిస్తున్న రైస్ మిల్లు ఆదివారం వచ్చిన గాలి వానకి కుప్పకూలిందని తెలిపారు. రైస్ మిల్లు నిర్మాణ ప్రాంగణంలో సుమారు 21 లక్షలతో నిర్మించిన రేకుల షెడ్డు గాలి దుమారానికి పదిలంగా ఉన్న కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న రైస్ మిల్లు మాత్రం కుప్పకూలటం వెనక నాసరికం నిర్మాణమే కారణమని రైతుల ఆరోపిస్తున్నారు.గతంలో కూడా రైస్ మిల్ నిర్మాణం పై నాసరికం నిర్మాణం అంటూ అధికారులకు ఫిర్యాదు చేసిన,పలు పత్రికలలో వార్తలు ప్రచురించిన మామూళ్లకే మద్దతు పలికిన అధికారులకు మాత్రం నిర్మాణ దశలో కన్నెత్తయిన చూడలేదని రైతుల ఆరోపిస్తున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం వచ్చిన గాలి దుమారానికి గ్రామంలో ఒక్క రేకుల షెడ్డు,ఐదు కరెంటు స్తంభాలు మాత్రమే ధ్వంసమైనాయని,సుమారు 90 లక్షలు హెచ్చించి నిర్మిస్తున్న రైస్ మిల్లు మాత్రం ఆదిలోనే హంసపాదు అన్నట్టు కుప్పకూలిందని రైతులు అంటున్నారు.అంగడి అమ్మి గొంగళి కొన్నట్టు కుర్నవల్లి సొసైటీలో సభ్యత్వం ఉన్న రైతుల పరిస్థితి ఉందని వారు అంటున్నారు.అంచు డాబే గాని పంచ డాబు కాదు అన్నట్టు ఎన్నో అవినీతి ఆరోపణల మధ్య గుత్తేదారు ఏకచిత్రాధిపత్యంగా నిర్మాణం చేపట్టటం పలు ఆరోపణలకు,అనుమానాలకు తావిస్తుందని రైతులు అంటున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి శిథిలావస్థకు చేరిన నివాస గృహాలు సైతం గాలి దుమారానికి ధ్వంసం అవని కుర్నవల్లి గ్రామంలో రైతుల కష్టం సుమారు 90 లక్షలకు పైగా హెచ్చించి నిర్మాణంలో ఉన్న రైస్ మిల్లు కుప్పకూలటం పై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.



# మరణం లోనూ వీడని బంధం!

## భార్య చనిపోయిన గంట వ్యవధి లోనే భర్త మృతి

## రామచంద్రాపురంలో ఆలుముకున్న విషాదచాయలు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 14 మహా:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని రామ చంద్రాపురం గ్రామంకు చెందిన బూధాటి హనుమరెడ్డి (81), యశోధ (76) లు వృద్ధ దంపతులు వీరికి ఒక కుమారుడు ఉన్నారు. సోమవారం యశోధ ఇంట్లో ప్రమాదవశాత్తు జారి కింద పడటంతో తలకు బలమైన గాయమైంది. దీంతో ఆమె ను ఖమ్మం లోని ఓ ప్రవేట్ హస్పిటల్ లో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా విషయం తెలుసుకున్న భర్త హనుమరెడ్డి కి గుండెపోటు కు గురైయ్యాడు. కుటుంబ సభ్యులు హస్పిటల్ లో చేర్పించారు. చికిత్స పొందుతూ గంట వ్యవధిలోనే మృతి చెందాడు. ఇన్నాళ్లు పాటు కలిసి ఉన్న దంపతులు ఒకే రోజు ఇరువురు మృతి చెందటంతో గ్రామంలో విషాయ చాయలు అలుముకున్నాయి. భార్యభర్తలు మరణం లోనూ ఒకటిగా ఉన్నారని...వీరి బంధం వీడదీయని అని పలువురు కొనియాడారు. మృతదేహాలను చూసేందుకు కుటుంబ స భ్యులు, బంధువులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున వచ్చారు. భార్య భర్తల అంత్యక్రియలను కన్నీటి వీడ్కోలు మధ్య నిర్వహించారు.

# ప్రజలందరి ఆరాధ్య దైవం అంబేద్కర్



**కూసుమంచి, ఏప్రిల్ 14,మహా:** డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు ల విగ్రహాల ను మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. పాలేరు నియోజవర్గం కూసుమంచి మండలం రాజుపేట గ్రామం నందు భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజుపేట గ్రామం నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్%ఞ% బాబు జగ్జీవన్ రావు విగ్రహాలను స్థానికులు ఏర్పాటు చేశారు. కాగా పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ సమాజ స్వప్నికుడు దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న 'బాబా సాహెబ్' కృషి మరువలేనిది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వేమూల వీరయ్య, రాజుపేట మాజీ సర్పంచ్ వాసంశెట్టి అరుణ, కల్లూరిగూడెం సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ నాయకులు గ్రామ అధ్యక్షులు స్థానికులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనతో యువత సాగాలి

**మణుగూరు, మహా:** మణుగూరు సిపిఐ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు ముందుగా మహిళా సమైక్య మణుగూరు మండల కార్యదర్శి దుబ్బాక నిర్మల, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

అనంతరం ర్యాలీగా అంబేద్కర్ సెంటర్ చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి , మరియు సమితి సింగారంలో పంచాయతీ కార్యాలయం ముందు ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగ%శీ% మోహన్ రావు లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మాట్లాడుతూ... బిఆర్ అంబేద్కర్ చిన్ననాటి



నుండే దేశభక్తి అలవర్చుకున్నారని ఆనాడు దేశంలో అంటరానితనం ,కుల వివక్ష బాగా ఉండేదని దానిని రూపుమాపాలని చిన్ననాటి నుండే చదువుకోవాలని పట్టుదలతో విద్యాభ్యాసం కోసం ఆయన అనేక అవమానాలు ఎదుర్కొని చదువుకున్నారని ఎన్ని అవాంతరాలు వచ్చినా కష్టాలు వచ్చినా ఉన్నత చదువులు చదవాలని పట్టుదలతో ముందుకు సాగారన్నారు. విదేశాలకు కూడా వెళ్లి చదువుకొని ఈ దేశంలో అమెదరికంటే ఎక్కువ చదువు చదివి అనేక డిగ్రీలు పొందారన్నారు.

# ముప్పు తేలకుండా... అభివృద్ధి ఎలా..?

## రామాలయం అభివృద్ధిపై నీలి నీడలు

### పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి 150 అడుగులు అనుమతి ఉండటం తో డైలమా



**మహా భద్రాచలం:** పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ద్వారా ముంపు ముప్పు ఎంతవుంటుందో తెలియకుండానే, రామాలయం అభివృద్ధి గురించి తెలంగాణా ప్రభుత్వం అడుగులు వేయడం పై పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. పోలవరం నిర్మాణ దశలో ఉండగానే 2022 లో భద్రాద్రిలో వరద నష్టం తీవ్రంగా ఉంది. పోలవరం ప్రాజెక్ట్ కు 150 అడుగులు నీటి నిల్వ చేసుకోవడానికి అనుమతులు ఉండటంతో, గతంలో ముంపు ముప్పు కొరకు చేసిన సర్వే ఉపయోగం ఉండదు. తెలంగాణా ప్రభుత్వం ఉమ్మడి సర్వే గురించి 10 సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో పోలవరం ప్రాజెక్ట్ అధారిటీ తృతీయ పక్ష సర్వే కు అంగీకరించింది. ఈ సర్వే పూర్తి అయిన తర్వాత ముంపు ముప్పును బట్టి భద్రాచలం రామాలయం అభివృద్ధి మొదలు పెట్టాలని, అప్పటి వరకూ అభివృద్ధి కోసం నిధులు వెచ్చించడం వలన ఉపయోగం ఉండదని పలువురు మేధావులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికే రామాలయం చుట్టూ ఉన్న 48 ఇండ్లు తొలిగించాడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రు. 34 కోట్లు మంజూరు చేసింది. ఇండ్లు యజమానులకు పరిహారం కూడా అందజేశారు. కొందరు పరిహారం చాలదంటూ మళ్ళీ కోర్టు ను ఆశ్రయుంచారు. పరిహారం చెల్లించినా... పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ముంపు ముప్పు గురించి తృతీయ పక్ష సర్వే పూర్తి అయిన తర్వాత, రామాలయం అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని, అప్పటి వరకూ ఇండ్లను తొలిగించవద్దనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

### ముందుగా కరకట్ట ఎత్తు పెంచాలి

పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ వలన భద్రాద్రిలో ముంపు ఏరియా పెరిగే అవకాశం ఉంది. భద్రాచలం పట్టణంలో వర్షం కురిస్తే... వరద నీరు 8 స్లుయిజ్ ల ద్వారా గోదావరిలో కలుస్తాయి. అయితే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా కాపర్ డామ్ పూర్తి అయిన నాటినుండి  వరదలు సమయంలో గోదావరి నెమ్మదిగా ప్రవహిస్తూ, పట్టణంలోని వరద నీరు గోదావరిలోకి వెళ్లకుండా అడ్డుకోవడం కారణంగా రామాలయం పరిసర ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయి. అంతే కాకుండా, పోలవరం నిర్మాణం పూర్తి అయితే భద్రాద్రి వద్ద గోదావరి నీటి మట్టం ఎప్పుడూ  50 అడుగులు ఉండే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఉన్న కరకట్ట బలహీనంగా, ఎత్తు తక్కువ ఉండటంతో వరదల సమయంలో కరకట్టకు గండి ఏర్పడితే భద్రాచలం పట్టణం మునిగిపోయే అవకాశం ఉంది. ఈ పరిస్థితిలో తృతీయ పక్ష సర్వే అనంతరం ముందుగా కరకట్ట ఎత్తు పెంచడమే కాకుండా పొడిగించాల్సిన అవసరం ఉంది. అనంతరం రామాలయం అభివృద్ధి చేస్తే... చిరస్థాయుగా నిలుస్తుంది.కేవలం ఇండ్లు తొలిగిస్తే.. నిర్మానుష్యం గా మారి ఉన్న అభివృద్ధికి ఆటంకం కలిగించినట్లు అవుతుంది.



## అభయాంజనేయ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



**అశ్వాపురం, మహా:** అశ్వాపురం మండలం బట్టిలగుంపు గ్రామపంయితీ బట్టామల్లయ్య గుంపులో శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డి సి సి బి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ,బూర్గంపాడు మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ , అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



**చర్ల,మహా:** జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి సూచనల మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు తోటమల్ల గోపాలరావు అధ్యక్షతన  సోమవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా  చర్ల సీఐ ఏ రాజు వర్మ , ఎస్ ఐ ఆర్ నర్సిరెడ్డిలు హాజరయ్యారు. అనంతరం  జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, సీనియర్ నాయకులు తడికల లాలయ్య, కొంగూరు రమణారావు,దొడ్డా ప్రభుదాస్, కొంగూరు నరసింహారావు, మండల గౌరవ అధ్యక్షులు మోత్కూరి ప్రభాకర్,సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జ్ బోళ్ల వినోద్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



**బోనకల్, మహా :** రాజ్యాంగ రూపశిల్పి,భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ప్రెస్ క్లబ్ -1 ఆధ్వర్యంలో రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేగల వేలాద్రి మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు.

## కోట్లాది ప్రజల విముక్తి ప్రదాత  అంబేద్కర్



**చర్ల,మహా:** మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యాల యంలో పార్టీ మండల అధ్యక్షులు కొండా కౌశిక్ అధ్యక్షతన భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా చరణ్ ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని కోట్లాది భారతీయుల ఆశాజ్యోతి అని కోట్లాది ప్రజల విముక్తి ప్రదాత అని కొనియాడారు.

# ఆదర్శప్రాయుడు అంబేద్కర్

## దేశానికే దారి చూపిన మహా మనిషి

## రాజ్యాంగ నిర్మాతకు ఎమ్మెల్యే పాయం ఘన నివాళి





**మణుగూరు,మహా:** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి మణుగూరు అంబేద్కర్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో తిరుగులేని మహా నాయకుడని.ఆయన తన జీవితం మొత్తం వివక్షకు గురైన వర్గాల ఆకాంక్షలకు,హక్కుల కోసం పోరాటానికి అంకితమయ్యారన్నారు..రాజ్యాంగ నిర్మాతగా ఆయన వహించిన పాత్ర దేశానికి దారి చూపిందని...సామాజిక,ఆర్థిక,రాజకీయ సమానత్వం ఆయన కల. అది నేడు కూడా శక్తివంతమైన మార్గదర్శకమని బీఆర్ అంబేద్కర్ వారు రూపొందించిన రాజ్యాంగం ద్వారానే రిజర్వేషన్లు పొందుతున్నామని అన్నారు.ఆయన చూపిన స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి ,టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,మహిళ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ

**నేలకొండపల్లి, ఏప్రిల్ 14 మహా:** స్థానిక తహశీల్దార్ గా వి.వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పని చేసిన తహశీల్దార్ మాణిక్యరావు ను కలెక్టర్ కార్యాలయం కు ఆటాచ్ చేసిన విషయం విధితమే. అదే కలెక్టర్ కార్యాలయంలో ధరణి విభాగంలో సూపరిండెంట్ గా పని చేస్తున్న వి.వెంకటేశ్వర్లు ను నేలకొండపల్లి తహశీల్దార్ గా బదిలీ చేయటంతో ఆయన ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళ్తున్న మాణిక్యరావు నుంచి చార్జీ తీసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ఆలస్యం మధుసూధన్రావు. బీ.రవి, రియల్టర్ల సంఘం నాయకులు గుండా బ్రహ్మం. జోగుపర్తి శ్రీనివాసరావు, అనంతు శేషగిరి, చిట్టెంశెట్టి వెంకటేష్, షేంషేర్, గోవింద్ తదితరులు నూతన తహశీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించండి

**కూసుమంచి, ఏప్రిల్ 14, మహా:** గ్రామస్థాయిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల మైన మాకు అనే సమస్యలు ఉన్నాయని,మా సమస్యలను రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కూసుమంచి మండలంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు కోరారు. సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించటం తో పాటు ఎఫ్టీలుగా కన్వర్ట్ చేసి మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

## తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు ఖండించిన తూర్పు కాపులు

**మహా భద్రాచలం:** తూర్పు కాపులతో సహా 26 కులాలను తిరిగి బి సి జాబితాలో చేర్చేందుకు పరిశీలిస్తున్నామని తెలంగాణా బి సి కమిషన్ పేర్కొంది. అయితే తీన్మార్ మల్లన్న ఒక బి సి ఆయుఉండి స్వాగతించాల్సింది పోయి, బి సి కమిషన్ నిర్ణయాన్ని ఒకసారి పునః పరిశీలించుకోవాలని మాట్లాడటం పై తూర్పు కాపులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణా రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా జీవిస్తూ, వివిధ వృత్తులు చేసుకుంటున్న 26 కులాలను బి సి జాబితాలో కలపాలని బి సి కమిషన్ ప్రకటించడం హర్షించ తగ్గ విషయం అని తూర్పు కాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంక్షేమ సంఘం భద్రాచలం అధ్యక్షులు యిజ్జాడ రాంప్రసాద్ పేర్కొన్నారు.

## గిరిజన చరిత్ర చెప్పండి

**మహా భద్రాచలం:** ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను సందర్శించడానికి జిల్లాలోని సందర్శకులు కాక ఇతర జిల్లాల నుండి కూడా పర్యాటకులు వస్తున్నందున ఎప్పటికప్పుడు మ్యూజియంను పరిశుభ్రంగా ఉంచి, వారికి మ్యూజియం లోని అన్ని కళాఖండాలను చూపించి, వాటికి సంబంధించిన చరిత్ర వారికి తెలిసే విధంగా వివరించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ఆయన సందర్శించారు. మ్యూజియం బయట నిర్మాణం చేపట్టిన మట్టి గృహాలు మ్యూజియంలోపల గోడలపై గిరిజన కల్చర్ కు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డి ఈ హరీష్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి ఐటీడీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కూసుమంచి, ఏప్రిల్ 14, మహా:** కూసుమంచి గ్రామం జిల్లా పరిషత్‌ఉన్నత స్కూల్ లో 2006-07వ సంవత్సరం పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. గురువులను సన్మానించి ఆ రోజుల్లో చదువుకున్న విద్య జ్ఞాపకాలను తీపి కబుర్లను విద్యార్థుల భవిష్యత్తును ఆటపాటలు గుర్తుచేసుకొని సంతోషంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోజు చదువుకున్న చదువులను సార్థికతం చేస్తూ ఆ తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఈనాడు ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని మేము అందరం ఆనాటి గురువులతో కలిసి ఈ రకంగా కలుస్తామని కలలో కూడా ఊహించలేదని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ నేడు ఇలా కలవడం చాలా ఆనందంగా ఉందని ఆనాటి శిష్యులు బృందం పూర్వ విద్యార్థులు అందరూ అన్నారు.

## సీపీఐ సీనియర్ నాయకుడు బుచ్చయ్య మృతికి సంతాపం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 14 మహా:** మండల లోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు బాలిన బుచ్చయ్య (90) సోమవారం ఉదయం ఆనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు, సిపిఐ సీనియర్ నాయకులు బాలిన పెద్ద నారాయణ, కనకబండి సీతారాములు,బాలిన చిన్న నారాయణ?. బుచ్చయ్య భౌతికకాయాన్ని కి అరుణ పతాకాన్ని కప్పి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు అయన పార్టీ కి చేసిన సెలవులను గుర్తు చేసుకున్నారు. ఎర్ర జెండా వీరాభిమాని అయిన బాలిన బుచ్చయ్య మృతి బాధాకరమని అన్నారు.నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపిటిసి బోల్లం రామారావు, ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మల్లేబోయిన ఉపేందర్, సిపిఐ గ్రామ శాఖ సహాయ కార్యదర్శి చుట్టూ వెంకన్న, గ్రామ సిపిఐ నాయకులు ముత్యాల వేంకటేశ్వర్లు, బాలిన అప్పారావు,చల్లా అప్పయ్య,బాలేబోయిన వేంకటేశ్వర్లు, చిలివేరు రేణుబాబు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పొడిగించాలి

**నెలకొండపల్లి, ఏప్రిల్ 14 మహా:** రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించాలని ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నేలకొండపల్లి మండలం లోని కర్నాటి కృష్ణయ్య భవనం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... ఆన్ లైన్ తలచిన సాంకేతిక సమస్యల వల్ల అర్హులైన అనేకమంది రేషన్ కార్డు లో పేరు లేక కుల,నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పొందలేకపోయారని తెలిపారు. నిరుపేదలైన యువకులు దరఖాస్తు చేసుకోలేక సతమతమవుతున్నారని పేర్కొన్నారు.వీరికి అవకాశం కల్పించడానికి మరోసారి దరఖాస్తు చేసుకునే గడువును పోడిగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్, ఉపాధ్యక్షుడు ఆలేటి మహేష్, నాయకులు బాలిన కృష్ణంరాజు,పెద్దపాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు

మహా పత్రిక

ANN తెలుగు





























